జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 13 | ఫిబ్రవరి | 2026 ◆ పేజీలు : 4

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**పాల్వంచ, కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 12,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మిగతా 2 లో...



2 లో..

## కౌంటింగ్ డే.. జిల్లాలో రాజకీయ ఉత్కంఠ



- 60 డివిజన్ల తీర్పుపై అందరి దృష్టి
- కొత్తగూడెం కార్పొరేషన్ ఫలితమే కీలకం
- అశ్వరావుపేట, ఇల్లందులో సమతూక పోటీ
- మెజార్టీ గణాంకాలపై పార్టీల లెక్కలు
- భద్రత మధ్య రౌండ్ వారీగా లెక్కింపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు రాజకీయంగా అత్యంత కీలకమైన రోజు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్లతో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. చిన్న చిన్న ఘటనలు మినహాయించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినా, ఫలితాలపై అన్ని పార్టీల్లో ఉత్కంఠ స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా రాజకీయాల దృష్టి ప్రధానంగా కొత్తగూడెం కార్పొరేషన్ పైనే ఉంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 12 – ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియుక్తులైన సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురువారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు స్వీకరించారు. ఉదయం సింగరేణి భవన్ కు విచ్చేసిన ఆయనకు సంస్థ జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్ స్వాగతం పలికారు. అనంతరం ఛైర్మన్ కార్యాలయంలో అధికారిక బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు డైరెక్టర్ (పర్సనల్ ఫైనాన్స్)గౌతం పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న ఛైర్మన్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు సింగరేణి సంస్థ పైన సంక్షిప్తంగా వివరించారు. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ 2002 బ్యాచ్ కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి. ఇప్పటివరకు ఆయన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శిగా పని చేశారు. గతంలో రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శిగా విశిష్ట సేవలు అందించారు. అంతకుముందు సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ప్రాంతాల్లో కూడా వివిధ హోదాల్లో పని చేశారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ గానూ, భద్రాచలం ఐటిడిఏ పీఓగా కూడా బాధ్యతలు నిర్వహించారు. సీనియర్ అధికారిగా పేరున్న డాక్టర్ శ్రీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సింగరేణి సంస్థ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

## 35కిలోల ఐఈడి లు నిర్వీర్యం



**చర్ల, ఫిబ్రవరి 12: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టుల వ్యతిరేక చర్యలో భాగంగా గురువారం ఆవపల్లి పోలీస్ స్టేషన్, సి ఆర్ పీ ఎఫ్ 196 ఆవపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 170వ బెటాలియన్ సంయుక్త బృందం ఆవపల్లి–ముర్దండ రోడ్డులో మందుపాతర నిర్మూలన విధులకు బయలుదేరింది. ముర్దండ క్యాంప్ నుండి 3.00 కి.మీ దూరంలో ఉన్న ఆవపల్లి–ముర్దండ రోడ్డులో, రోడ్డు పక్కన 5 అడుగుల లోపల రోడ్డు దిగువన 2 అడుగుల దిగువన ఒక ఫాక్స్ హోల్ తయారు చేసి మావోయిస్టులు ఉంచిన దాదాపు 30 కిలోల ఐఈ డి ని బిడి బృందం గుర్తించింది. పెద్ద వాహనాలను లక్ష్యంగా చేసుకునే ఉద్దేశ్యంతో మావోయిస్టులు రోడ్డు కింద ఐ ఈ డి ని అమర్చారు అని అధికారులు అన్నారు .మందుపాతర నిర్మూలన సమయంలో అది గుర్తించబడినప్పుడు, ఐ ఈ డి ని సురక్షితంగా బయటకు తీయడానికి ప్రయత్నించారు, కానీ ఐ ఈ డి చాలా లోతులో మిగతా 2 లో...

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత తప్పనిసరి

- కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు కోరారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అల్లికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సప్ గ్రూపులలో వచ్చే ఏపీకే ఫైల్స్ ను ఎవరు ఓపెన్ చేయవద్దని, ఒకవేళ ఓపెన్ చేస్తే మన ఫోన్ ఫైబర్ గాడి చేతిలోకి వెళ్లడంతో పాటు అకౌంట్ నుంచి డబ్బులు పోయే అవకాశం ఉందన్నారు. ఈ మధ్య కాలంలో హాని ట్రాప్ పెరిగిపోతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మాట్లాడితే జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వాటి వల్ల వీడియో లను రికార్డు చేసి బ్లాక్మెయిల్ చేస్తారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రక్రియ పూర్తయినందున, కౌంటింగ్ కు రాజకీయ పార్టీలు, ప్రతి ఒక్క అభ్యర్థి సహకరించాలని కోరారు. స్ట్రాంగ్ రూమ్ మిగతా 2 లో...

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి...)

వద్ద ఉన్న సీసీ కెమెరాల కోసం డిఎస్పి కార్యాలయంలో డిస్ప్లే చేయడం జరుగుతుందన్నారు. బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ కు సంతకాలతో కూడిన స్టిక్కర్ అతికించడం జరుగుతుందని గుర్తు చేశారు. స్ట్రాంగ్ రూమ్ తో పాటు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థి, కౌంటింగ్ ఏజెంట్ ను మాత్రమే లోనికి అనుమతించబడునని, తప్పనిసరిగా ఐడి కార్డు ఉండాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిదంగా కౌంటింగ్ కేంద్రం వద్ద 143 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉందని, కౌంటింగ్ పూర్తయ్యాక ఎవరు సభలు, సమావేశాలు, ర్యాలీలు, డిజె సౌండ్ సిస్టమ్, బాణసంచా కాల్చవద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ తాటిపాముల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## 35కిలోల ఐఈడి లు నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి...)

అమర్చబడినందున భద్రతా దళాలు దానిని అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు. పెద్ద వాహనాలను దెబ్బతీసే ఉద్దేశ్యంతో స్విచ్ సిస్టమ్ సహాయంతో మావోయిస్టులు రోడ్డు కింద ఐఈడి ని అమర్చారు అని అన్నారు .భద్రతా దళాల అప్రమత్తత కారణంగా మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశారు. ఐ ఈ డి నిర్వీర్యం తో రోడ్డుపై లోతైన గొయ్యి పడింది రోడ్డును పూడ్చి ట్రాఫిక్ పునరుద్ధరించారు. గురువారం గంగాలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎఫ్ ఓ బి దోడితుమ్నార్ ప్రాంతంలో సి ఆర్ పీ ఎఫ్ 153 బెటాలియన్ మందుపాతర నిర్మూలన చేస్తున్నప్పుడు, మావోయిస్టులు అమర్చిన 05 కిలోల ప్రెజర్ ఐ ఈ డి ని గుర్తించి అక్కడికక్కడే నిర్వీర్యం చేశారు.

## నూతన లేబర్ కోడ్ విధానానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాల రిలే నిరాహారదీక్ష

**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఐటీసీ పీఎస్పీడీకి చెందిన కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష చేపట్టిన వారిలో గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, సెక్రటరీ ముక్కు జీవన్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, బీఆర్టీయూ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, అజీమ్, టీఈయూ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వీరన్న, సోమిరెడ్డి, నరేంద్ర, సతీష్, లక్ష్మిలు పాల్గొనగా దీక్షా శిబిరానికి సీనియర్ కార్మిక నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, గోనె దారుగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను,పాటి అశోక్, భూక్యా కృష్ణ, సతీష్, దాసు, శ్రీకాంత్, శంకర్, భద్రు, కుమార్, బెజ్జంకి కనకాచారి, పూర్ణ, పంగి సురేష్ పాటు ఇతర పార్టీల నాయకులు సర్పంచ్ కిషోర్ నాయక్, కొండమ్మ తదితరులు మద్దతు పలికారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఐటీసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



# కౌంటింగ్ డే.. జిల్లాలో రాజకీయ ఉత్కంఠ



- 60 డివిజన్ల తీర్పుపై అందరి దృష్టి
- కొత్తగూడెం కార్పొరేషన్ ఫలితమే కీలకం
- అశ్వరావుపేట, ఇల్లందులో సమతూక పోటీ
- మెజార్టీ గణాంకాలపై పార్టీల లెక్కలు
- భద్రత మధ్య రౌండ్ వారీగా లెక్కింపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నేడు రాజకీయంగా అత్యంత కీలకమైన రోజు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్లతో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. చిన్న చిన్న ఘటనలు మినహాయించి పోలింగ్ ప్రశాంతంగా ముగిసినా, ఫలితాలపై అన్ని పార్టీల్లో ఉత్కంఠ స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లా రాజకీయాల దృష్టి ప్రధానంగా కొత్తగూడెం కార్పొరేషన్ పైనే ఉంది.**

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

60 డివిజన్లలో స్పష్టమైన మెజార్టీ ఎవరికొస్తుందన్నది కీలకం. కాంగ్రెస్, సిపిఐ మధ్య ప్రధాన పోటీ సాగిందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ కొన్ని డివిజన్లలో ప్రభావం చూపుతుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు కొన్ని చోట్ల కీలక పాత్ర పోషించే అవకాశం ఉందన్న చర్చ కొనసాగుతోంది. అదేవిధంగా అశ్వరావుపేటలో పోటీ సమతూకంగా జరిగిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అభివృద్ధి, స్థానిక సమస్యలు, గిరిజన ప్రాంతాల అంశాలు ప్రచారంలో ప్రధానంగా వినిపించాయి. ఫలితాలు తక్కువ తేడాతో రావచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఇల్లందులో కూడా ఆసక్తికర సమీకరణాలు కనిపించాయి. పాత నాయకత్వం, కొత్త అభ్యర్థుల మధ్య పోటీ ఫలితాల్లో ప్రతిఫలిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే పార్టీలు తమ తమ లెక్కల్లో నిమగ్నమయ్యాయి. చివరి నిమిషం ప్రచారం, పోలింగ్ శాతం, బూత్ వారీ సమీకరణాలు అన్ని కలిసి ఫలితాలపై ప్రభావం చూపుతాయన్న అంచనాలు ఉన్నాయి. మెజార్టీ రేఖ దాటే సంఖ్య ఎవరికొస్తుందన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న. రాజకీయ వాతావరణాల దృష్ట్యా ఇప్పటికే అధికారులు కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో రౌండ్ వారీగా ఓట్ల లెక్కింపు జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. ఏదేమైనా జిల్లాలో పట్టణాలపై ఎవరి రాజకీయ పట్టు బలంగా ఉందన్నది నేడు స్పష్టమవనుంది.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొత్తం రెండు రౌండ్లలో 60 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఒక అసిస్టెంట్, ఒక మైక్రో ఆబ్జర్వర్ ను నియమించడంతో పాటు అవసరమైన రిజర్వ్ సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి ఎన్నికల నియమావళి, ఓట్ల లెక్కింపు విధానం, అనుసరించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించామని వివరించారు. ప్రతి దశలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల






అనంతరం స్ట్రాంగ్ రూమ్ లను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీల్ చేసి భద్రపరిచినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు అభ్యర్థులు లేదా వారి ఎన్నికల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్ లను తెరవనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని, ప్రతి టేబుల్ వద్ద పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేందుకు ప్రత్యామ్నాయ జనరేటర్ సౌకర్యం కల్పించామని, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, వైద్య సహాయం వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం వద్ద మూడు స్థాయిల భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. అనుమతిపత్రాలు కలిగిన సిబ్బంది, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, అధీకృత మీడియా ప్రతినిధులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక నిఘా బృందాలను మోహరించినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రం పరిధిలో చట్టవ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయుటకు సెక్షన్ 163-బి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం ఐదుగురికిపైగా వ్యక్తులు గుమికూడరాదని, అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని . నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వదంతులు, అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక సైబర్ నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, నియమావళి ప్రకారం నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు సహకరించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, పాల్వంచ డిఎస్పి సతీష్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం చొరవతో కొత్తగుంపులో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**పినపాక,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):** పినపాక మండలం జానంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తగుంపు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ అంతరాయాలు, లో–వోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు.గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు కొత్తగుంపు గ్రామాన్ని టౌన్ ఫీడర్‌కు మార్చడంతో విద్యుత్ సరఫరా స్థిరంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏఎల్ఎం మురళి శ్రీకారం చుట్టగా, విద్యుత్ శాఖ అధికారులు సాంకేతిక మార్పులు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్‌రావు, గ్రామస్తులు కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మెగా క్యాంప్ ఏర్పాటు

**పినపాక,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని ప్రజలకు ఉపయోగపడే విధంగా రేపు అనగా శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో మెగా క్యాంపును నిర్వహించనున్నట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం ఈ బయ్యారం పంచాయతీ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు పోస్టల్ సేవలపై అవగాహన కల్పిస్తూ, వివిధ సేవలను ఒకే వేదికపై అందించనున్నారు.ఈ మెగా క్యాంపులో ఆధార్ అప్డేట్, కొత్త ఖాతాల ప్రారంభం, సుకన్య సమృద్ధి యోజన, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఆర్డీ , ఎంఐఎస్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. అలాగే సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక సహాయం కల్పించనున్నట్లు తెలిపారు.పోస్టల్ శాఖ అధికారులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు బ్యాంకింగ్ మరియు పొదుపు పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు అవసరమైన ఆధార్ కార్డు, పాస్‌బుక్, ఫోటోలు తదితర పత్రాలు వెంట తీసుకురావాలని కోరారు.ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని, తమ అవసరాలకు సంబంధించిన సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

## కార్మిక–కర్షక సంఘాల సార్వత్రిక సమ్మె



**పినపాక,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి ):** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక–కర్షక సంఘాల ఆధ్వర్యంలో గురువారం పినపాక మండలంలో సార్వత్రిక సమ్మె ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా కార్మిక హక్కులు, రైతు సంక్షేమం, ప్రజా రంగ సంస్థల పరిరక్షణ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను నిరసిస్తూ ఈ సమ్మె చేపట్టినట్లు సంఘాల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీగా చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలలో చేసిన మార్పులను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకుడు దుబ్బ గోవర్ధన్, సిఐటీయూ నాయకురాలు సోనా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా కార్మికులు మరియు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వల్ల వేలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు.కార్మిక,కర్షక సంఘాల ఐక్య పోరాటం ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం సాధ్యమవుతుందని, అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, రైతులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె సక్సెస్



**ఇల్లందు, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, ఎన్ఆర్ ఈజీఎస్ పథకాన్ని వంద రోజుల పని విధానాన్ని గతంలో ఉన్న విధంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మె సక్సెస్ అయ్యిందిఐఎన్టియుసీ ఏరియా ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ బ్రాంచె సెక్రటరీ యండి నజీర్ అహ్మద్, టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్, ఐఎఫ్టియు నాయకుడు కొక్కు సారంగపాణి లు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ ను వెంటనే బిజెపి ప్రభుత్వం వెనక్కి తీసుకోని, కార్మికుల రక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరు మార్చాలని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోచికొండ సత్యనారాయణ, మహబూబ్, కోసూరు సత్యనారాయణ, మధు, మేకల శంకర్, దేవరకొండ శంకర్, సంజీవరావు, రాసుద్దీన్, రామ్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రిలియంట్ కళాశాలలో వీడ్కోలు కార్యక్రమం



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో గల బ్రిలియంట్ జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం కళాశాలలో జరిగిన వీడ్కోలు సభలో సీనియర్, జూనియర్ విద్యార్థులు సరదాగడిపారు.మొదటిగా వందేమాతరం గీతం ఆలపించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఏజెన్సీలో సూదుర ప్రాంతాలకు వెళ్లలేక పోయిన వాళ్ళకోసం బ్రిలియంట్ కాలేజ్ స్థాపించి స్టేట్ ర్యాంకులతో నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా తమలోని నైపున్యాలను గుర్తించి అన్ని విధాలుగా ప్రోత్సహించి ఎంతో నమ్మకాన్ని కలిగించిన చైర్మన్ బిఎన్ఆర్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న ప్రతి ఒక్కరు టాప్ కాలేజ్ లలో, యూనివర్సిటీలలో చదివి అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని దానికి బ్రిలియంట్ విద్యాసంస్థలు ఎప్పుడు వెన్నంటూ ఉంటుందని తెలిపారు.కాలేజ్ పూర్తి అయి వెళ్తున్నటువంటి సెకండ్ ఇయర్ విద్యార్థులందరు డాక్టర్ బిఎన్ఆర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హెడ్మిసెస్ స్వర్ణకుమారి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**బూర్గంపహాడ్,ఫిబ్రవరి12 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలోని భట్టిగూడెం గ్రామానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గ్రామ ప్రజలు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులను కాపాడుకుందాం

- బూర్గంపహాడ్ లో ర్యాలీ, ధర్నా




**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ):** దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లో సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసేలా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని వీటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మహాత్మగాంధీ పేరుతో ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, కేంద్రం 90శాతం నిధులు రాష్ట్రాలకు ఇవ్వాలన్నారు. నూతన విద్యుత్ బిల్లు నూతన విత్తన చట్టం రద్దుచేయాలని, కనీసవేతనం రూ.26వేలు కార్మికులకు ఇవ్వాలని, పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయా కార్మిక సంఘాల నాయకులతో కలిసి తహశీల్దార్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులతో పాటు ఆయా కార్మిక సంఘాల నాయకులు గుంటక కృష్ణ, కందుకూరి నాగేశ్వరరావు, అనసూర్య, నాగమణి, బుచ్చమ్మ, భారతి, విజయ, పద్మ, బుజ్జి, పుష్ప, వెంకన్న, భాస్కర్, సాయి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## తోటమల్ల సురేష్ బాబుకు అరుదైన గౌరవం

**చర్ల, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ):** చర్ల మండల పరిధి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న సురేష్ బాబు కు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 22 వ తేదీన భద్రాచలం లో జరగనున్న భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యం లో జరగనున్న 24 వ అంతర్ రాష్ట్ర నాటిక పోటీలలో వివిధరంగాలలో పలు అవార్డులు సాధించి ఇటీవల బంగారు నంది పొందిన సురేష్ బాబు ను ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు .ప్రతీ సంవత్సరం సినీప్రముఖులను కళాకారులను సత్కరిస్తున్న భద్రాద్రీ కళాభారతి ఈ ఏడాది ప్రముఖ సీసీనీనటులు గౌతమ్ రాజు తో పాటుగా సురేష్ బాబు తోటమల్ల కు ఆత్మీయ సత్కారం చేయనున్నారు సురేష్ బాబు సత్కారానికి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ,మండల విద్యాధికారి పి .వి .రమణ, సహ ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేశారు .



## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

- ఏఐటీయూసీ, సీఐటీయూ గర్జన




**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి12. ప్రజా జ్యోతి:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో (ఏఐటీయూసీ) మరియు (సీఐటీయూ) ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై కార్మికులు ధర్నా చేపట్టారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి, మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం పని చేస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య విమర్శించారు. 2026 ఏప్రిల్ నుండి అమలు చేయాలని చూస్తున్న ఈ కొత్త కోడ్ ల వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సీఐటీయూ నాయకురాలు వజ్జ సుశీల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొమరం హన్మంతరావు, నాయకులు కసనబోయిన నరేష్, గొగ్గల రాజేందర్, పూనెం సుజాత, ఏఐటీయూసీ నాయకురాలు అరుణ, నర్సమ్మ, నాగమణి, సీఐటీయూ నాయకురాలు సుగుణ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల స్మారక స్తూపాలు కూల్చివేత







**చర్ల , ఫిబ్రవరి 12: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గురువారం కుత్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోబ్రా 210 బెటాలియన్ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ సమయంలో 2025 సంవత్సరంలో మాడ్ ప్రాంతంలోని ఇంద్రావతి నది ఒడ్డున మరణించిన మావోయిస్టు కమాండర్ సి సి ఏం బసవరాజు జ్ఞాపకార్థం మావోయిస్టులు నిర్మించిన స్మారక చిహ్నాన్ని భద్రతా దళాలు గుర్తించి పూర్తిగా కూల్చివేశాయి. అదే క్రమంలో, గంగాలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తోడ్కా కోర్చోలి పెద్దకోర్మ దట్టమైన అటవీ ప్రాంతంలో సోదాలు ప్రాంత ఆధిపత్యం సమయంలో మావోయిస్టులు నిర్మించిన స్మారక చి హ్నాలను సి ఆర్ పీ ఎఫ్ 222 బెటాలియన్ బృందం గుర్తించి వాటిని కూల్చివేసింది. మావోయిస్ట్ సంస్థ హింసాత్మక భావజాల ప్రజా వ్యతిరేక ప్రచారాన్ని అంతం చేసే దిశగా ఈ చర్య ఒక ముఖ్యమైన అడుగు అని భద్రతా దళాల ఈ చర్యతో ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు చిహ్నాలకు అక్రమ నిర్మాణాలకు చోటు లేదని స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది అని అధికారులు అన్నారు .

# కౌంటింగ్ కు అంతా సిద్ధం!

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత
- కౌంటింగ్ కు 72 మంది సిబ్బంది, 16 టేబుల్స్ ఏర్పాటు



**ఇల్లందు, ఫిబ్రవరి 12, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికలకు పోలింగ్ పూర్తయి, బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ కు చేరాయి. నేడు జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అధికారులు అంతా సిద్ధం చేశారు. ఇప్పటికే 24 ఏరియాలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఉదయం 8 గంటల నుంచి ప్రారంభించనున్నారు. ఇల్లందు మున్సిపాలిటీలో 24 వార్డులకు గానూ 33,723 ఓటర్లు ఉండగా పురుషులు 16,222, మహిళలు 17,497, ఇతరులు నలుగురు ఉన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ 24 వార్డులు, బిఆర్ఎస్ పార్టీ సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని బిఆర్ఎస్-20, సిపిఐ-2, సిపిఎం-1, ప్రజాపంథా మాస్ లైన్-1, బిజెపి-17, జనసేన-7, బిఎస్పి-1, స్వతంత్రులు 30 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో 23,121 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇల్లందు మున్సిపల్ ఎన్నికల్లో 68.56 శాతం పోలింగ్ నమోదైంది. అందులో పురుషులు 11,152, మహిళలు 11,965, ఇతరులు నలుగురు ఓట్లను వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపుకు 16 టేబుల్స్ ఏర్పాటు చేసి, 72 మంది సిబ్బందిని నియమించారు, కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఇల్లందు డిఎస్పి పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు, ఇబ్బందితో భారీ బందోబస్తు ఉంచనున్నారు. ఎన్నికల అధికారుల సంతకాలతో కూడిన పాస్ లు ఉంటేనే కౌంటింగ్ హాల్లోకి అనుమతించనున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు, డీజే ల వినియోగం, బాణసంచా కాల్చవద్దని, మున్సిపాలిటీ పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించవద్దని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఓటర్ ఏ పార్టీ వైపు మొగ్గుచూపారో.. ఎవరికి పట్టం కట్టనున్నారో.. తెలియాలంటే మరి కొన్ని గంటలు వేచి ఉండాల్సిందే.

## భారీ నిరసన ప్రదర్శన

- కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- రేపాకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.




**చర్ల, ఫిబ్రవరి 12: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం దేశ సంపదను, కార్మికుల శ్రమను దో చుకోవడం కోసమే కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ టాలను మార్చి కొత్త చట్టాలను తీసుకొచ్చిందని తె లంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ విమర్శించారు, గురువారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు వందలాది మందితో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు, అనంతరం పాయం రాదాకుమారి అద్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భారత దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కార్పోరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందన్నారు. దేశ ప్రయోజనాల కాపాడలేని మోదీ ప్రభు త్వం పై కార్మికులు , రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు . కేంద్ర ప్రభుత్వం కార్మిక హ క్కులను కాలరాస్తూ ఏకపక్షంగా తీసుకువచ్చిన నా లుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చే శారు. అదే విధంగా మన దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బ తీసే నూతన విత్తన ముసాయిదా బిల్లు, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాం డ్ చేశారు, దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన "సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (శాంతి) యాక్ట్" ను ఉపసంహరించుకోవాలని ఇది ప్రైవేట్ విదేశీ సంస్థలు లాభాపేక్షతో అత్యంత ప్రమాదకర అణు విద్యుత్ ఉత్పత్తిలోకి ప్రవేశించడానికి వీలు కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాం తాల్లో ఉపాధి కల్పించే ఏంజియెన్ఆర్ఈజి ని పునరుద్ధరించాలని వికసిత్ భారత్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామిన్) చట్టం, 2025 రద్దు చేయాలని , బీమా కంపెనీలలో 100% ఎఫ్ డి ఐ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న 65 లక్షల, ప్రభుత్వ రంగ పోస్టులను భర్తీ చేయాలని , అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న బోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు,, ఎన్‌హెచ్‌ఎం వైద్యులు నర్సులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల, మండల కన్వీనర్ పాయం రాదాకుమారి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యు లు బందెల చంటి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సం ఘం జిల్లా కమిటీ సభ్యులు కారం నరేష్, గ్రామ పం చాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్యాణ్, విజయ్, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప, ఆశావర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఎం.సుజాత, రాంబాయి, మధ్యాహ్న బోజన కార్మికుల సంఘం మండల అద్యక్ష, కార్యదర్శులు శ్యామ ల సమ్మక్క, నిరోషా, వివోఏల సంఘం మండ ల నా యకులు అనురాధ, రవి, గణేష్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాలాజీ, కార్యదర్శి కోడి రెక్కల నాగరాజు, సత్తిరాజు, గురునాథం పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు

- శివాలయ అభివృద్ధి పనులకు శ్రీకారం





**ఆళ్ళపల్లి. ఫిబ్రవరి12. ప్రజాజ్యోతి:** మండల పరిధిలో మర్కోడు గ్రామం లో గురువారం సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా శివాలయ ప్రాంగణంలో మట్టి పనులు ప్రారంభం. ఈ నెల 15న జరగనున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, మర్కోడు గ్రామపంచాయతీ శివాలయం వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు. సర్పంచ్ శ్రీమతి సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ ఆధ్వర్యంలో ఆళ్ళపల్లి మండల మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య కొబ్బరికాయ కొట్టి, ఆలయ ప్రాంగణంలో మట్టి పోసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు. కెక్కెర్ల సునీత, మద్దెల నాగేంద్ర, కొమరం రజిత, కొమరం రామారావు, పూణెం నరేందర్, బొమ్మల రత్నకుమారి, పాయం వసంత. సుతారి కృష్ణ. కసబోయిన వెంకటేశ్వర్లు , ఇరుప నాగేశ్వరావు, కొమరం వెంకటేష్, కొమరం రామనాథం, సుతారి రామ్మూర్తి, దొడ్డి రాము, బుర్ణ రవి, కీసరి అశోక్. గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు